భవానీ అష్టకమ్ - భావార్థముతో.



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

భవానీ అష్టకమ్ (భవాన్యాష్టకమ్)

01. న తాతో న మాతో న బన్ధు ర్న దాతా
న పుత్రో న పుత్రీ నభృత్యో న భర్తా।
న జాయా న విద్యా న వృత్తి ర్మ మైవ
గతిస్త్వం గతిస్త్వం త్వ మేకా భవాని॥

అమ్మా! ఓ భవానీ! నాకు తల్లి గాని, తండ్రి గాని, కొడుకు గాని, కూతురు గాని, యజమాని గాని, సేవకుడు గాని, భార్య గాని బంధువు గాని, విద్య గాని, వృత్తి గాని, ఏదియు లేదు. కేవలం నీవే నాకు దిక్కు . నీవే దిక్కు.

తండ్రి, తల్లి, బంధువులు, దాతలు, పుత్రుడు, పుత్రిక, భార్య, భర్త, విద్య ఇవేమీ నన్ను రక్షించలేవు. నాకు రక్షకురాలవు నీవే భవాని.

02. భవాబ్ధావపారే మహాదుఃఖ భీరుః
పపాత ప్రకామీ ప్రలోభీ ప్రమత్తః।
కుసంసార పాశప్రబద్ధః సదాహం
గతిస్త్వం గతిస్త్వం త్వ మేకా భవాని॥

అమ్మా! భవానీ! కామాంధుడనై, లోభినై, మత్తుడనై, జన్మపాశబద్ధుడనై, భరించలేని దుఃఖంలో మిక్కిలి భయాన్వితుడనై, సంసార సాగరమున మునిగిపోయాను. తల్లీ నీవు తప్ప నాకెవరు దిక్కు లేరు. నీవే దిక్కు.

దుఃఖభరితమైన, భయంకరమైన, అనంతమైన ఈ సంసార సాగరంలో మాకు దిక్కు కేవలం నీవు మాత్రమే మాతా.

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

03. న జానామి దానం న చ ధ్యాన యోగం
న జానామి యం(తం)త్రం న చ స్తోత్ర మంత్రం।
న జానామి పూజాం న చ న్యాస యోగం
గతిస్త్వం గతిస్త్వం త్వ మేకా భవాని॥

అమ్మా! భవానీ! దానము, ధ్యానము, మంత్రము, యంత్రము, పూజ - పునస్కారము, న్యాసము, యోగము, ఇవేమి నాకు తెలియదు. తల్లీ నీవు తప్ప నాకెవరు దిక్కు లేరు. నీవే దిక్కు.

దానం చేయటం, ధ్యానము, యోగము, మంత్ర తంత్ర ప్రార్థనలు, పూజా విధులు తెలియని నాకు కేవలం నీవు మాత్రమే దిక్కు మాతా.

04. న జానామి పుణ్యం న జానామి తీర్థం
న జానామి ముక్తిం లయం వా కదాచిత్।
న జానామి భక్తిం వ్రతం వాపి మాతః
గతిస్త్వం గతిస్త్వం త్వ మేకా భవాని॥

అమ్మా! భవానీ! పుణ్యకార్యములేదు, తీర్థసేవలేదు, మోక్షోపాయము తెలియదు, జన్మరాహిత్యము తెలియదు, భక్తిమార్గము తెలియదు. ఏ వ్రతములు తెలియవు. తల్లీ నీవు తప్ప నాకెవరు దిక్కు లేరు. నీవే దిక్కు.

పుణ్య కార్యములు, తీర్థ యాత్రలు, భక్తి, ముక్తి, ఆధ్యాత్మిక విషయ జ్ఞానం లేని నాకు దిక్కు కేవలం నీవే కదా తల్లీ.

05. కుకర్మీ కు సంగీ కు బుద్ధిః కు దాసః
కు లాచారహీనః కదా చారహీనః।

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

కుదృష్టిః కు వాక్యప్రబంధః సదాహం
గతిస్త్వం గతిస్త్వం త్వ మేకా భవాని॥

తల్లీ! దుష్కర్మాచరణము, చెడుసాంగత్యము, దుర్బుద్ధులు, దుష్టసేవకజనము, కులాచారహీనత్వము, దురాచార తత్పరత, చెడు ఆలోచనలు, చెడ్డమాటలాడడం ఇవి నా లక్షణములు. అందుచేత నీవు తప్ప నన్నుద్ధరించుటకు వేరు దిక్కు లేదు. నీవే దిక్కు.

చెడు సంస్కారాలకు చెడు నడతకు, చెడు స్నేహాలకు, చెడు ఆలోచనలకు, చెడు కార్యములకు లోనై, చెడు బుద్ధులకు అలవాటుపడిన నన్ను రక్షించగలిగేది కేవలం నీవే కదా మాతా.

06. ప్రజేశం రమేశం మహేశం సురేశం
దినేశం నిశీధేశ్వరం వా కదాచిత్।
న జానామి చాన్యత్ సదాహం శరణ్యే
గతిస్త్వం గతిస్త్వం త్వ మేకా భవాని॥

ఆమ్మా! బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరుడు, సూర్యుడు, ఇంద్రుడు, చంద్రుడు ఇంకెందరెందరో దేవతలున్నారు. ఒకరిని గురించి కూడ నే నెరుగను. నాకు వేరెవరు తెలియదు. నీవే దిక్కు తల్లీ, నీవే దిక్కు.

త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల గురించి, ఇంద్ర, సూర్య, చంద్రాది దేవతల గురించి నాకు తెలియదు. నాకు దిక్కు నీవేనని మాత్రం తెలుసుకున్నాను.

07. వివాదే విషాదే ప్రమాదే ప్రవాసే
జలే చానలే పర్వతే శత్రు మధ్యే।

Kiron Type Institute

అరణ్యే శరణ్యే సదా మాం ప్రపాహి
గతిస్త్వం గతిస్త్వం త్వ మేకా భవాని॥

అమ్మా! వివాదమునగాని, విషాదమునగాని, ప్రమాదమునగాని, ప్రవాసమునగాని, నీటిలోగాని, కొండలమీదగాని, అడవులలోగాని, శత్రువుల మధ్యగాని, ఎక్కడైన నన్ను నీవే రక్షించాలి తల్లీ.

వివాదాలలో కానీ, విషాద సమయంలో కానీ, నిరాశ నిస్పృహలలో కానీ, జలమధ్యంలో, అగ్ని జ్వాలలలో కానీ, శత్రు మధ్యంలో కానీ, అడవులలో కానీ చిక్కుకున్నప్పుడు మాకు దిక్కు నీవు తప్ప ఎవరు ఉన్నారు తల్లీ.

08. అనాథో దరిద్రో జరారోగయుక్తో
మహాక్షీణ దీన స్సదా జాడ్య వక్త్రః।
విపత్తౌ ప్రవిష్టః ప్రణష్టః సదాహం
గతిస్త్వం గతిస్త్వం త్వ మేకా భవాని॥

ఓ జగత్ జననీ నేను అనాథను, ఏమీలేనివాడిని. ముసలితనము, రోగములు, జాడ్యములు నన్ను పీడించు చున్నవి. మహా విపత్సముద్రమున మునిగి యున్నాను. సర్వ విధముల కష్ట నష్టములకు లోనయి యున్నాను. నీవే నన్నుద్ధరించాలి తల్లీ! నీవే దిక్కు. నీవే దిక్కు.

నిస్సహాయుడైన, అనాథుడైన, దిక్కులేని, దిక్కుతోచని పరిస్థితులలో చిక్కుకుని విలవిలలాడుతున్న నన్ను కరుణతో రక్షించమని ప్రార్థిస్తున్నాను.

// ఇతి శ్రీ శంకరాచార్య విరచిత శ్రీ భవాన్యాష్టకమ్ సంపూర్ణమ్ //

– – – = – – –

అభ్యారోహ మంత్రము

ఓం అసతో మా సద్గమయ।
తమసో మా జ్యోతిర్గమయ।
మృత్యోర్మా ఉ(అ)మృతం గమయ॥

అవాస్తవిక స్థితినుండి వాస్తవిక స్థితికి, అజ్ఞానం నుండి జ్యోతిస్స్వరూపానికి, మరణం నుండి శాశ్వత అమృత స్థితికి నన్ను గొనిపొమ్ము!

- - - = - - -

గణపతి మంత్రము

ఓం గణానాం త్వా గణపతిగ్ం హవామహే
కవిం కవీనాముపమశ్రవస్తమమ్।
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆ నః
శృణ్వన్నూతిభిస్సీద సాదనమ్॥

// ఓం శ్రీ మహా గణపతయే నమః //

దేవగణాలకు అధిపతివి, గణపతిగా వినుతికెక్కిన నిన్ను స్తుతించి, ఆహ్వానిస్తున్నాము. మేధావులలో నువ్వు అగ్రగణ్యుడవు. సాటిలేని ఖ్యాతి గడించినవాడవు. ప్రధానులలో ముఖ్యుడవు. వేదాలకు అధిపతివి. మా వినతి ఆలకించి మమ్ము తక్షణం వచ్చి రక్షించు! మహా గణాధిపతివైన నీకు నమస్కారము.

- - - = - - -

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)